# COMMUNIST PARTY OF INDIA (MARXIST)
## ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,
తేది : 25 సెప్టెంబర్, 2020.

**డా॥ ఎస్.పి.బాలసుబ్రమణ్యం మృతికి సంతాపం**

ప్రముఖ సినీ గాయకుడు, నటుడు, సంగీత దర్శకుడు డా॥ ఎస్.పి.బాలసుబ్రమణ్యం మృతికి భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ సంతాపాన్ని తెలియజేస్తున్నది. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటిస్తున్నది.

బాలసుబ్రమణ్యం దక్షిణాది భాషల్లోనే గాకుండా హిందీ సినిమాల్లోనూ సైతం సినీ రంగంలో తనదైన ముద్రవేశారు. 16 భాషల్లో 40 వేలకు పైగా పాటలు పాడి రికార్డు సృష్టించడమేగాక నటుడుగానూ, డబ్బింగ్ ఆర్టిస్టుగానూ, సంగీత దర్శకుడిగానూ తన ప్రతిభను చాటిచెప్పారు. ఇటువంటి బహుముఖ ప్రజ్ఞాశాలి మరణం సినీ రంగానికి తీరనిలోటు. అనారోగ్యంతో మృతి చెందిన ఆయన మరణంపట్ల సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ సంతాపం ప్రకటిస్తున్నది.

(పెనుమల్లి మధు)
రాష్ట్ర కార్యదర్శి